# అపోస్తలుడైన సౌలు కొరింథు పట్టణములో ఆదివారం ఆరాధనలు చేసాడా?

## బ్రదర్: ఐజక్ ఇ. కుసుమ

**1.కొరింథీ 16:1-4**

**1. పరిశుద్ధులకొరకైన చందా విషయమైతే నేను గలతీయ సంఘములకు నియమించిన ప్రకారము మీరును చేయుడి.**

**2. నేను వచ్చినప్పుడు చందా పోగుచేయకుండ ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది తనయొద్ద కొంత సొమ్ము నిలువ చేయవలెను.**

**3. నేను వచ్చినప్పుడు మీరెవరిని యోగ్యులని యెంచి పత్రికలిత్తురో, వారిచేత మీ ఉపకార ద్రవ్యమును యెరూషలేమునకు పంపుదును.**

**4. నేను కూడ వెళ్లుట యుక్తమైనయెడల వారు నాతో కూడ వత్తురు.**

అపోస్తలుడైన సౌలును అర్ధం చేసుకోవాలన్నా ఆయన మాటలను మనం అర్ధం చేసుకోవాలనుకున్నా ముందుగా ఆయన సమకాలికుడైన  పేతురు చెప్పిన మాటలు ఒకసారి పరిశీలించాలి.

2 పేతురు 3:15. మరియు మన ప్రభువుయొక్క దీర్ఘశాంతము రక్షణార్థమైనదని యెంచుకొనుడి. ఆలాగు మన ప్రియ సహోదరుడైన పౌలుకూడ తనకు అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున మీకు వ్రాసియున్నాడు. 16. వీటిని గూర్చి తన పత్రికలన్నిటిలోను బోధించుచున్నాడు; **అయితే వాటిలో కొన్నిసంగతులు గ్రహించుటకు కష్టమైనవి. వీటిని విద్యావిహీనులును, అస్థిరులైనవారును, తక్కిన లేఖనములను అపార్థముచేసినట్లు, తమ స్వకీయ నాశనమునకు అపార్థము చేయుదురు**. 17. ప్రియులారా, మీరు ఈ సంగతులు ముందుగా తెలిసికొనియున్నారు గనుక మీరు నీతివిరోధుల తప్పుబోధవలన తొలగింపబడి, మీకు కలిగిన స్థిరమనస్సును విడిచి పడిపోకుండ కాచుకొనియుండుడి.

తరువాత అపోస్తలుడైన సౌలు యొక్క ప్రయాణాలు క్షుణ్ణంగా తెలియాలి. అంతవరకు ఆయన పత్రికలు అర్ధం కావు. ఎక్కడో ఒక్కో ముక్క పట్టుకుని దానితో సిద్ధాంతం తయారుచేద్దామంటే అది జరిగే పని కాదు.

# అపోస్తలుడైన సౌలు 4 ప్రయాణాలు చేసాడు:

## 1, అపోస్తలుడైన సౌలు యొక్క మొదటి ప్రయాణము:

**(సౌలు, బర్నబా, మార్కు అను**

**మారుపేరు గల యోహాను)**

**అ.కార్య 13:1.....14:26 వరకు**

1, సిరియాలోని అంతియొకయ నుండి ............అ.కార్య 13:1-13

2, సెలూకయకు ......................................................అ.కార్య 13:4

3, కుప్రలోని సలమీ .............................................అ.కార్య 13:4,5

4, కుప్ర ద్వీపములోని పాపు అనే ఊరు ............అ.కార్య 13:6-12

5, పంపూలియాలోని పెర్గే ....................................అ.కార్య 13:13

6, పిసిదియలోని అంతియొకయ .....................అ.కార్య 13:14

7, ఈకొనియ ..........................................................అ.కార్య 14:1-6

8, లుకయొనియలోని లుస్త్ర ................................అ.కార్య 14:6-19

9, దెర్బేకు .............................................................అ.కార్య 14:20,21

10, లుస్త్ర ..............................................................అ.కార్య 14:21

11, ఈకొనియ .........................................................అ.కార్య 14:21

12, పిసిదియలోని అంతియొకయ ...................అ.కార్య 14:21

13, పెర్గే .................................................................అ.కార్య 14:22

14, అత్తాలియ ......................................................అ.కార్య 14:25

15, సెలూకయ ......................................................అ.కార్య 14:25

16. సిరియాలోని అంతియొకయ ......................అ.కార్య 14:26

## 2, అపోస్తలుడైన సౌలు యొక్క రెండవ ప్రయాణము:

### (సౌలు, సీల, తిమోతి,లూకా,

### మధ్యలో కలిసిన మరికొందరు)

### <u>అ.కార్య 15:36...18:22</u>

**1, సిరియాలోని అంతియొకయ ..................అ.కార్య 15:36**

**2, కిలికియ ద్వారము ................................అ.కార్య 15:41**

**3, దెర్బె ..................................................అ.కార్య 16:1-6**

**4, లుస్త్ర ..................................................అ.కార్య 16:1**

**5, ఈకొనియ ............................................అ.కార్య 16:2**

**6, పిసిదియలోని అంతియొకయ ...............అ.కార్య 16:**

**7, ప్రుగియ ..............................................అ.కార్య 16:6**

**8, గలతీయ ............................................అ.కార్య 16:6**

**9, ముసియ ............................................అ.కార్య 16:6**

**10, బితూనియ? .......................................అ.కార్య అ6:6**

**11, త్రోయ ..............................................అ.కార్య 16:8**

**12, మాసిదోనియ? ...................................అ.కార్య 16:9,10**

**13, సమొత్రాకేకు ....................................అ.కార్య 16:11**

**14, నెయపొలికి .......................................అ.కార్య 16:11**

**15, ఫిలిప్పీ ...........................................అ.కార్య 16:11,12**

**16, అంఫిపొలి ........................................అ.కార్య 17:1**

**17, అపొల్లోనియ ....................................అ.కార్య 17:1**

**18, థెస్సలోనిక........................................అ.కార్య 17:1**

**19, బెరయ .............................................అ.కార్య 17:10**

**20, సముద్రతీరము ..................................అ.కార్య 17:14**

**21, ఏథెన్సు ............................................అ.కార్య 17:15**

**<u>22, కొరింథు ..........................................అ.కార్య 18:1</u>**

23, కేంక్రెయ ...........................................అ.కార్య 18:18

24, ఎఫెస్సు...........................................అ.కార్య 18:19

25, కైసరియ ...........................................అ.కార్య 18:21

26, యెరూషలేము ...................................అ.కార్య 18:22

27. సిరియాలోని అంతియొకయ ..............అ.కార్య 18:22

## 3, అపోస్తలుడైన సౌలు యొక్క మూడవ ప్రయాణము:

## (సౌలు, లూకా, సోపత్రు, అరిస్తార్కు,

## సెకుందు, గాయి, తిమోతి, తుకికు మొ//వారు)

**అ.కార్య 18:23.....21:17**

1, సిరియాలోని అంతియొకయ .....................అ.కార్య 18:22,23

2, గలతీ ..................................................అ.కార్య 18:23

3, ప్రుగియ ..........................................................అ.కార్య 18:23

4, ఎఫెసు ..........................................................అ.కార్య 19:1-20

5, అసియ ..........................................................అ.కార్య 19:22

6, మాసిదోనియకు? ..........................................అ.కార్య 20:1

7, గ్రీసు ..........................................................అ.కార్య 20:2

8, సిరియ? ..........................................................అ.కార్య 20:3

9, మాసిదోనియకు? ..........................................అ.కార్య 20:3

10, త్రోయ ..........................................................అ.కార్య 20:4,5

11, ఫిలిప్పీ విడిచి త్రోయ ................................అ.కార్య 20:6

12, అస్సు ..........................................................అ.కార్య 20:13,14

13, మితులేనే ......................................................అ.కార్య 20:14

14, కీయొసు ..........................................................అ.కార్య 20:15

15, సమొసుకు ......................................................అ.కార్య 20 ;15

16, మిలేతు ..........................................................అ.కార్య 20:15

17, కోసు ..........................................................అ.కార్య 21:1

18, రోదు ..........................................................అ.కార్య21:1

19, పతర ..........................................................అ.కార్య 21:1

20, తూరు ........................................................అ.కార్య 21:3

21, తోలెమయి ...................................................అ.కార్య 21:7

22, కైసరియ .......................................................అ.కార్య 21:15

23. యెరూషలేము ...........................................అ.కార్య 21:17

4. అపోస్తలుడైన పౌలు యొక్క నాలుగవ (రోమా) ప్రయాణము:

(అ.కార్య 21:27....28:16...వరకు)

1, యెరూషలేము ....................................అ.కార్య 21:27

2, అంతిపత్రి ..........................................అ.కార్య 23:3

3, కైసరియ ..............................................అ.కార్య 23:32

4, సీదోను ...............................................అ.కార్య 27:3

5, లుకియలో ఉన్న మూర ......................అ.కార్య 27:5

6, మంచిరేవులు ....................................అ.కార్య 27:8

7, క్రేతు ....................................................అ.కార్య 27:13

8, అద్రియ సముద్రము ...........................అ.కార్య 27:27

9, మెలితే ద్వీపవాసము ..........................అ.కార్య 28:1

10, సురకూసై ..........................................అ.కార్య 28:12

11, రేగి .....................................................అ.కార్య 28:13

12, పొతియొలికి ......................................అ.కార్య 28:14

13, అప్పియ సంతపేట ..........................అ.కార్య 28:15

14, త్రిసత్రములు ...................................అ.కార్య 28:15

15. రోము (ఇటలీ) ...................................అ.కార్య 28:16

అపోస్తలుడైన సౌలు యొక్క **రెండవ ప్రయాణములో** ఆయన కొరింథు వస్తాడు. సౌలు ఏథెన్స్ నుండి కొరింథుకు వచ్చి అక్కడ సంవత్సరము ఆరునెలలు ఉన్నాడు, అ.కార్య 18:1+11. **ప్రతి విశ్రాంతిదినమున** ఆయన సమాజమందిరములో తర్కించుచు యూదులను, గ్రీసు దేశస్తులను ఒప్పించుచుండెను. ఏమని ఒప్పిస్తున్నాడు? యషువ యే మెస్సీయ అని: అంతేగాని ఆయన కొరింథులో ఆదివారం ఆరాధనలు ఎక్కడా చెయ్యలేదు. కొరింథు పట్టణములో అనేకమందిని మెస్సీయ వైపు నడిపించాడు. వాళ్ళకి బాప్తీస్మములు కూడా ఇచ్చాడు. 18:8. అందుకే కొరింథీయులకు మొదటి, రెండవ పత్రికలు వ్రాసాడు. వారి ఆరాధన దినము ముగిసిపోయాక వచేది ఆదివారం. అందుకే పరిశుద్ధుల కొరకైన చందా షబ్బాతు అయ్యిపోయాక ప్రోగుచెయమని చెపుతున్నాడు. అయినా దానిని వారివద్దనే ఉంచమని చెపుతున్నాడు. దానిని యెరూషలేము పంపించడానికి సిద్ధపరుస్తున్నాడు. అది కూడా కొంతకాలము వరకే పరిమితం. అదే విషయాన్ని 1.కొరింథీ 16:1-4 వచనాలలో వ్రాస్తున్నాడు: అదేవిధముగా చెయ్యమని గలతీయులకు సహితం వ్రాసాడు

**అ.కార్య 11:27. ఆ దినములయందు ప్రవక్తలు యెరూషలేమునుండి అంతియొకయకు వచ్చిరి. 28. వారిలో అగబు అను ఒకడు నిలువబడి, భూలోకమంతట గొప్ప కరవు రాబోవుచున్నదని ఆత్మ ద్వారా సూచించెను. అది క్లౌదియ చక్రవర్తి కాలమందు సంభవించెను. 29. అప్పుడు శిష్యులలో ప్రతి వాడును తన తన శక్తికొలది యూదయలో కాపురమున్న సహోదరులకు సహాయము పుంపుటకు నిశ్చయించుకొనెను.**

**గనుక ఇక్కడ 1.కొరింథీ 16:1-4 లోని విషయం పరిశుద్ధుల కొరకైన చందాయే గాని ప్రార్ధనలో మనం పట్టే చందా కాదు.**

అపోస్తలుడైన సౌలు యొక్క వాడుక ఏమిటో కూడా తెలియదా వీరికి? **అ.కార్య 17:2** గనుక సౌలు **తన వాడుక చొప్పున** సమాజపు వారియొద్దకు వెళ్ళి మెస్సీయ శ్రమపడి మృతులలోనుండి లేచుట ఆవశ్యకమనియు.....

**ప్రతి విశ్రాంతిదినమున ఆయన సమాజమందిరానికి వెళ్ళడం ఆయన వాడుక:**

**అ.కార్య 18:1+11. ప్రతి విశ్రాంతిదినమున** ఆయన సమాజమందిరములో తర్కించుచు యూదులను, గ్రీసు దేశస్తులను ఒప్పించుచుండెను

విశ్రాంతిదినము పాటించుట ఆయన వాడుక అనిచెపితే అబద్ధబోధకులంతా కాదు కాదు ఆయన కేవలం యూదులతో వాధించడానికి + ఒప్పించడానికి + వారికి సువార్త చెయ్యడానికి వెళ్ళేవాడే గాని ఆరాధనకు కాదు అని బుకాయింపులు చేస్తూ ఉంటారు.

ఒకసారి యెహెజ్కేల్ 46:3,9 చదివితే ఆ దినమున యావెకు ఆరాధన చేయాలి అని చెప్పబడినది. తర్కములు, వితర్కములు, వాదోపవాదములకు అది సమయము కాదు.

అ.కార్య 13:5 వారు సలమీలో ఉండగా యూదుల సమాజమందిరములలో యెలోహీం వాక్యము ప్రచురించుచుండిరి.

**(వాదములు వేసుకుంటున్నారా లేక తర్కాలు చేస్తున్నారా?)**

అ.కార్య 13:14 అప్పుడు వారు పెర్గే నుండి బయలుదేరి పిసిదియ లోనున్న అంతియొకయకు వచ్చి విశ్రాంతిదినమందు సమాజమందిరములోనికి వెళ్ళి కూర్చుండిరి.

**(వాదములు వేసుకుంటున్నారా లేక తర్కాలు చేస్తున్నారా?)**

అ.కార్య 13:15 ధర్మశాస్త్రమును ప్రవక్తల లేఖనములను చదివిన తరువాత సమాజమందిరపు అధికారులు  సహోదరులారా, ప్రజలకు మీరు ఏదైనా బోధ వాక్యము చెప్పవలెనని యున్న యెడల చెప్పుడని వారికి వర్తమానము చేసిరి

అప్పుడు సౌలు వారికి వాక్యము బోధించాడు. అక్కడ తర్కములు వాదములు ఏమీ చెయ్యలేదు. సౌలు యొక్క బోధ కొంతమంది నమ్మి ఆయనను వెంబడించారు, మరికొంత మంది అడ్డం తిరిగారు.

ఇంకా మీకు పూర్తి వివరాలు కావాలనుకుంటున్నారా అయితే మీరు తప్పక మన తెలుగు-ఇంగ్లీషు వెబ్ సైట్ **(www.aotle-india.org)** చూడాల్సిందే: అక్కడ అన్నీ మీకొరకు పొందుపరిచి ఉంచాము. మీకు ఎలాంటి సందేహములు, ప్రశ్నలు ఉన్ననూ మమ్ముని నిర్మొహమాటంగా అడగవచ్చును:

మేము 24 గంటలూ మీకు అందుబాటులోనే ఉంటాము. మీరు జస్ట్ ఒక మిస్సిడ్ కాల్ ఇవ్వండి చాలు: మేమే మీకు ఫోన్ చేసి అన్నీ వివరంగా చెప్పగలవారము:

సదా ఆయన సేవలో :


బ్రదర్: ఐజక్ ఇ. కుసుమ

ఫోన్స్: 98493 85038, 94400 85737

**www.aotle-india.org**